ప్రత్యక్ష సాక్షి
తెలుగు దినపత్రిక
RNI No.APTEL/2011/38267

## మల్లాపూర్ మోడల్ స్కూల్లో ఫ్రెషర్స్ పార్టీ..

దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్లో బుధవారం ప్రిన్సిపల్ భూమేష్ ఆధ్వర్యంలో ఫ్రెషర్సు పార్టీ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అనేది విద్యార్థి జీవితంలో కీలకమైన దశ, ఈ దశలో విద్యార్థులు నిలకడగా రాణించాలని అందుకు అవసరమైన గైడెన్స్ వారి వారి ఆధ్యాపకుల నుండి అందిపుచ్చుకొని విజయ వంతంగా కొనసాగాలని ఆశించారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ నిర్వహించే ఈ పార్టీలో విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమ ఆధ్యాంతం అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భూమేష్ తో పాటు ఆధ్యాపకం బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సంపుటి : 16 సంచిక : 059 గురువారం 10-09-2026
ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

## నేడే ఘనంగా న్యూ శాంపేటలో పోచమ్మ తల్లి బోనాల పండుగ

### భక్తులకు ఎలాంటి ఆ సౌకర్యాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశాం : తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

న్యూ శాయంపేట, తెలంగాణ రాష్ట్రంలోని ఆ గ్రామానికి ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేకత ఉంది. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర మంతటా పోచమ్మ తల్లి బోనాలు శ్రావణం మాసం ప్రారంభం నుండి నెలలో చివరి బుధవారం వరకు జరుపుకుంటారు. కానీ గ్రేటర్ వరంగల్ పరిధిలోని 31 డివిజన్ న్యూ శాయంపేట గ్రామంలో శ్రావణమాసం చివరి గురు వారం జరుపుకోవడం ఈ గ్రామానికి ఉన్న ప్రత్యేకత. కొన్ని వందల ఏళ్లుగా రాష్ట్రం లోని అన్ని పోచమ్మ పండగలు అయిపోయాకే చివరిగా.. న్యూ శాయంపేట గ్రామంలోని ఊరు చివరన ఉన్న స్వయంభు పోచమ్మ తల్లి బోనాలు జరుపు కోవడం ఆగ్రామానికి ఉన్న ప్రత్యేకతగా చెప్పవచ్చు.న్యూ శాయం పేటలో ఉన్న అన్ని కులాల వారు ఒకే రోజు పోచమ్మ తల్లి బోనాలను సమర్పిస్తారు. తెలంగాణ రాష్ట్రంలో దసరా పండుగను ఏవిధంగానైతే తెలంగాణ ప్రజలు జరుపుకుంటారో అదే విధంగా గ్రామ, గ్రామవాసులు ఆడపడుచులను బంధు మిత్రులను ఆహ్వానించు కొని, పెద్ద జాతరల చిన్న పెద్ద అందరు కలిసి అమ్మవారి కి మొక్కులు సమర్పించి ఆశీర్వాదం తీసుకుంటారు. పోచమ్మతల్లి బోనాలకి న్యూ శాయంపేట గ్రామం నుండి కాకుండా హనుమకొండ వరంగల్ నగరాల్లోని పోచమ్మ తల్లి భక్తులు వేలాదిగా పాల్గొం టారు. న్యూ శాయంపేట గ్రామం నగరంలో ఉన్నా కూడా ఓ గ్రామీణ వాతావరణాన్ని పోలి ఉంటుంది గ్రామస్తులంతా కూడా.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగి స్తున్నారు.

కుమ్మరులే పూజారులు కొన్ని వందల ఏళ్లుగా పోచమ్మ తల్లి కి కుమ్మరులే పూజారులుగా (శాలివాహనులు ) కొనసాగు తున్నారు.అమ్మవారి ప్రతిమను కుమ్మరిలతోపాటు గ్రామ పెద్దలు అన్ని కులాల వారు అమ్మవారి ప్రతిమను ఊరేగిం పుగా తీసుకెళ్ళి పండగ రథయాత్ర జరుపుతారు. ప్రత్యేకతగా మేకపోతుల బండి . పోచమ్మ తల్లి బోనాల్లో భాగంగా న్యూ శాయంపేటకు చెందిన యాదవులు మేక పోతుల బండిని కట్టి ఊరేగిం పుగా తీసుకెళ్తారు. మేక పోతుల బండి... ఊరేగింపులో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. గ్రామస్తులంతా కుటుంబ సభ్యులతో కలిసి డప్పు చప్పుళ్లతో అమ్మవారికి బోనాలను సమర్పిస్తారు. పకడ్బందీగా ఏర్పాట్లు .తాజా మాజీ కార్పొరేటర్ మామిండ్ల రాజు తెలంగాణ రాష్ట్రంలోనే శ్రావణమాసం చివరి గురు వారం నాడు పోచమ్మ తల్లి బోనాలను న్యూ శాయంపేట గ్రామంలో అంగరంగ వైభవం గా, జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని 31 డివిజన్ తాజా మాజీ కార్పొ రేటర్ మామిండ్ల రాజు అన్నా రు. కోరిన కోరికలు తీర్చే పోచమ్మ తల్లి పండగ తమ గ్రామానికి అంతటికీ ఓ పండగ వాతావరణంలా ఉంటుందని, గ్రామంలోని అన్ని కులాలవారు పిల్లాపాపలతో బంధు మిత్రు లతో అమ్మవారి దర్శనాన్ని చేసుకుంటారు, కోరిన కోరికలు తీర్చే పోచమ్మ తల్లికి బోనా లతో పాటు, మేకలు గొర్రెలు కోళ్లను బలి ఇస్తారని అన్నారు. పోచమ్మ తల్లి జాతరలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి త్రాగునీరు, పోలీస్ వారి సహకారంతో బారి కేడ్లు ,బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు, గ్రామంలోని అన్ని కులాల పెద్ద మనుషులతో, అన్ని రకాలుగా సిద్ధం చేసినట్లు తెలిపారు. పోచమ్మ తల్లి దర్శనానికి వీఐపీల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ఇప్పటికే హనుమకొండ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నరసింహరావు,సుబేదారి సిఐ. రంజిత్ ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే నాయన రాజేందర్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య , ఇతర ప్రజాప్రతినిధులు అధికారులుకు కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆహ్వానం పలికారు.

## పుసుకుపల్లి ఇసుక క్వారీలో భారీ అక్రమాలు..




టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మంథనినియోజకవర్గం మహాదేవపూర్ మండలం పుసుకుపల్లి ఇసుక క్వారీలో ఇసుక తరలించే లారీల వద్ద అదనంగా ఒక్కో లారీకి రూ. 5 వేల చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన రుసుములతో పాటు ఈ అదనపు మొత్తాలు ఎందుకు వసూలు చేస్తున్నారనే ప్రశ్నలు లారీ యజమానులు, డ్రైవర్ల నుంచి వ్యక్తమవుతున్నాయి.రసీదు లేకుండానే వసూళ్లా?లారీలను క్వారీ నుంచి బయటకు పంపించే సమయంలో ఒక్కో లారీకి రూ. 5 వేల చొప్పున అదనంగా డబ్బులు అడుగుతున్నారని కొందరు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఈ మొత్తానికి సంబంధించి అధికారిక రసీదు ఇస్తున్నారా? ఏ నిబంధన ప్రకారం వసూలు చేస్తున్నారు? అనే విషయాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఇసుక రుసుములు, సీనరేజ్ తదితర చార్జీలకు అదనంగా ప్రైవేటుగా డబ్బులు వసూలు చేస్తున్నట్లయితే అది తీవ్రమైన అంశమని వాహనదారులు పేర్కొంటున్నారు.అధికారుల పర్యవేక్షణ ఎక్కడ..?ఇసుక క్వారీల నిర్వహణ, ఇసుక తరలింపు, వాహనాల నుంచి వసూలు చేస్తున్న రుసుములపై సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది.

అయితే పుసుకుపల్లి క్వారీలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అదనపు వసూళ్లపై అధికారుల తనిఖీలు జరిగాయా? జరిగితే ఏం తేలింది? అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.సమగ్ర విచారణకు డిమాండ్పుసుకుపల్లి ఇసుక క్వారీలో లారీల నుంచి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రూ. 5 వేల వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే ప్రత్యేకంగా విచారణ చేపట్టాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.క్వారీలోకి వచ్చే లారీల సంఖ్య, ఒక్కో లారీ నుంచి వసూలు చేస్తున్న మొత్తం, వసూళ్లకు సంబంధించిన రికార్డులు, రసీదులు, ప్రభుత్వానికి జమవుతున్న మొత్తాలను అధికారులు పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయాలని, ఆరోపణల్లో వాస్తవం లేదని తేలితే సంబంధిత క్వారీ యాజమాన్యం నుంచి అధికారిక వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పుసుకుపల్లి ఇసుక క్వారీపై సమగ్ర తనిఖీ నిర్వహిస్తారా? అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేస్తారా? అనేది వేచి చూడాలి.!

## హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు..





ప్రత్యక్ష సాక్షి... హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ఆఫీస్‌లో జరిగాయి. ఈ నెల 6వ తేదీన ఆయన పుట్టినరోజు జరిగిన ప్పటికీ, గతంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సమయంలో ఇంచార్జిగా పనిచేసిన కాలంలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డితో ఏర్పడిన ప్రత్యేక పరిచయాల నేపథ్యంలో జూబ్లీహిల్స్ ముఖ్య నాయకులు బుధవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భం గా సోమాజిగూడ కార్యాలయం లో జూబ్లీహిల్స్ నియోజక వర్గానికి చెందిన పలువురు ముఖ్యనాయకులు, మహిళా నాయకులు ఆయనతో కేక్ కట్ చేయించి, బొకేలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ బలోపే తానికి ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు.

## సభా గౌరవాన్ని మంటగలపొద్దు..

### కాళోజీ స్ఫూర్తితో అన్యాయాన్ని ప్రశ్నించాలి : వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

శాసనసభలో స్పీకర్ స్థాయిలో ఉన్న వ్యక్తిపై అనుచిత, అసభ్య పదజాలం ఉపయోగిం చడం ప్రజాస్వామ్య విలువ లను దిగజార్చడమేనని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని హనుమకొండలోని కాళోజీ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాళోజీ సేవలను, సాహిత్య ప్రస్థానాన్ని స్మరించు కున్నారు.అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ స్పీకర్ ఏ కులం, ఏ మతానికి చెందిన వ్యక్తి అన్నది కాకుండా ఆ కుర్చీని, రాజ్యాంగబద్ధమైన పదవిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. అనుచిత పదజాలం ఉపయోగించిన వారు తమ తప్పును తెలుసుకుని కూడా క్షమాపణ చెప్పేందుకు ముందుకు రాక పోవడం విచారకరమన్నారు. ప్రజాప్రతినిధులు హుందాగా వ్యవహరించాల్సిన అసెంబ్లీలో ఇలాంటి పదజాలానికి తావివ్వ డం ఎవరూ హర్షించరని పేర్కొన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న కేసీఆర్ ఇలాంటి భాషను గతంలో ఎప్పుడైనా ప్రోత్సహిం చారా? పార్లమెంట్లోగానీ, అసెంబ్లీలో గానీ ఇలాంటి పదజాలం వినడం జరిగిందా? అని ప్రశ్నించారు. తప్పు జరిగితే అంగీకరించి క్షమాపణ చెప్పడం నాయకత్వ లక్షణమని, దాంతో గౌరవం తగ్గదని వ్యాఖ్యానిం చారు.మహిళా పోలీసుల పట్ల అమర్యాదపై చర్యలు తీసు కోవాలి.మహిళా పోలీసు సిబ్బందితో వ్యవహరించే తీరుపైనా ఎంపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళా కానిస్టేబుల్ అయినా, ఉన్నతాధికారి అయినా ప్రతి మహిళను గౌరవించడం భారతీయ సంస్కృతిలో భాగమన్నారు. మహిళా పోలీసుల సమక్షంలో కేటీఆర్, హరీష్ రావు చొక్కాలు విప్పడం, ఆందోళన సమ యంలో వ్యవహరించిన తీరు తీవ్రంగా అభ్యంతరకరమని పేర్కొన్నారు.ప్రభుత్వాన్ని ప్రశ్నించాలంటే అసెంబ్లీలో ప్రశ్నించండి.. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది" అని అన్నారు. ప్రజాధనంతో నడిచే శాసన సభా సమావేశాలను అడ్డు కోవడం, కాలయాపన చేయడం ద్వారా ప్రజలకు ఏమి సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభ వంటి చట్టసభల్లో టీషర్టులపై రాతలు, ప్లకార్డులు వంటి వాటికి నిబంధనల ప్రకారం అనుమతి ఉండదని గుర్తుచేశారు.

మహిళల భద్రతపై స్పష్టమైన సందేశం అవసరం?

మహిళా సాధికారత గురించి మాట్లాడుతున్న సమయంలో, చట్టాన్ని అమలు చేసే మహిళా పోలీసులే రాజకీయ ఆందోళ నల్లో ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటే భవిష్యత్తులో వారు విధులు నిర్వహించేం దుకు భయపడే పరిస్థితి ఏర్పడుతుందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ మంత్రులు వ్యవహరించే తీరు వారి కార్యకర్తలు, అనుచరు లకు కూడా ఆదర్శంగా మారుతుందని అన్నారు.ఈ ఘటనపై తాను జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేసినట్లు డా. కడియం కావ్య తెలిపారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి, బాధ్యులైన కేటీఆర్, హరీష్ రావులను కమిషన్ ముందు వివరణ కోరాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. తెలంగాణ డీజీపీ, పోలీస్ కమిషనర్, తెలంగాణ శాసనసభ సెక్రటేరియట్, సంబంధిత అధికార యంత్రాం గం కూడా ఘటనను పరిశీ లించి తగిన చర్యలు తీసుకో వాలని కోరినట్లు వెల్లడించారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయాలి.. విధానాలను ప్రశ్నించాలి.. ప్రజా సమస్యలపై పోరాడాలి. కానీ ఆందోళనలు కూడా హుందాగా, ప్రజాస్వా మ్య పద్ధతుల్లోనే ఉండాలి. మహిళలను గౌరవించడం, చట్టసభల గౌరవాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత" అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు.



## ప్రజాకవిగా అనేక సేవలను అందించిన కాళోజీ నారాయణరావు




ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

తెలంగాణ భాష, యాసకు ప్రత్యేకమైన ఔన్నత్యం, విశిష్టమైన గుర్తింపు ఉందని అల్ఫోర్స్ పాఠశాల నిర్వా హకులు డా. వి. వనజా నరేందర్ రెడ్డి అన్నారు. అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకల్లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కాళోజీ నారాయణరావు గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ భాష, యాస ద్వారానే ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సందేశాన్ని ప్రజల్లోకి కాళోజి నారాయణరావు గారి స్ఫూర్తితో ఎంతో ప్రభావవంతంగా తీసుకెళ్ల గలిగామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ భాష లోని సరళత, సహజత్వం, సూటిదనం, ఆత్మీయత ప్రజలను ఉద్యమంతో అనుసంధానించడంలో వారిని ఏకతాటిపైకి తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ యాస, భాషలోని ప్రత్యేకత ఎంతోమందిని ఆకట్టుకోవడంతో పాటు ప్రేరణనిచ్చిందని, నేటికీ తెలంగాణ యాస తనదైన ప్రత్యేకతతో ప్రజల మనసు లను ఆకట్టుకుంటోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

3లో

## ఇంట్లోనే సముద్ర స్నానం

## ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు పంపిణీ చేసిన 16 వార్డ్ కౌన్సిలర్ అరిసె వనజ మురళి



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి చైతన్య నగర్‌లోని మండల ప్రాథమిక పాఠశాలలోబుధవారం 16 వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పిల్లలందరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవాలని మంచి క్రమశిక్షణతో విద్యార్థులు నేర్చుకొని తరగతి గదిలో మంచి ర్యాంకులతో ఉన్నత స్థానాలలో ఉండాలని సలహాలు సూచనలు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుశీల మాట్లాడుతూ ఈ యొక్క సహకారం అందించిన 16 వార్డు కౌన్సిలర్ అరిసె వనజకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరిసె మురళి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పట్టణ ప్రజలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం కాళోజి జీవితం..




(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా.మాలతి కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సమావేశానికి అతిథి ఉపన్యాసాన్ని అందించడానికి అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి నారోజు వెంకటరమణ ప్రత్యేక ప్రసంగాన్ని అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళోజి నా గొడవ కవితలలోని సామాజిక, రాజకీయ, ఆర్థిక విషయాలని విశ్లేషించారు.బడిపలుకుల భాష కాదు,పలుకుబడుల భాష కావాలని కాళోజీ చెప్పారని తెలిపారు.తెలంగాణ భాషలోని ప్రత్యేకతను, పదాల వెనుక ఉన్న శాస్త్రీయమైన అంశాలను విద్యార్థులకు ఆసక్తి కలిగేలా వివరించారు. కాళోజీ ధిక్కారస్వరాన్ని పరిచయం చేశారు. తెలుగు శాఖ అధ్యక్షులు ఎర్రోజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాళోజి ఉద్యమ జీవిత ప్రస్థానాన్ని, వారి సాహితీ సేవను,వారు పొందిన బిరుదులను విద్యార్థులకు వివరించారు. అన్య భాషలు నేర్చి ఆంధ్రంబురాదంచు సకలించు ఆంధ్రుడా చావవెందుకురా ..లాంటి కవితల్ని పాడి,విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ డా. మాలతి మాట్లాడుతూ కాళోజీ జీవితం స్ఫూర్తిదాయకమైనదని వారు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. ఈ సమావేశానికి వైస్ ప్రిన్సిపల్ ఎస్ పద్మజ, తెలుగు శాఖ అధ్యాపకులు డా. కవిత, రేణుక, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డా.సమత, గీతా రాణి, రాధిక, కళ్యాణి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఇల్లును పసుపు నీళ్లతో శుద్ధి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి..

## కాంగ్రెస్ సీనియర్ నేత.. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్




దళిత స్పీకర్‌ను అవమానిం చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో కేసీఆర్ ఫార్మ్ హౌస్‌కు వెళ్లిన దళిత నాయకు ల పట్ల వివక్ష చూపుతూ పసుపు నీళ్లతో ప్రదేశాన్ని శుద్ధి చేయడం అత్యంత అవమాన కరమైన చర్య , ప్రోత్సహించిన కేసీఆర్ ని శిక్షించాలని అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రామకృష్ణ తీవ్రంగా ఖండించా రు.దళితులు వచ్చినందుకు శుద్ధి చేయడం అంటరాని తనాన్ని ప్రోత్సహించే చర్యగా కనిపి స్తోందని, ఈ ఘటనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికైనా బీఆర్ఎస్‌లో ఉన్న దళిత నాయకులు, మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌తో పాటు ఇతర నాయకులు ఈ ఘటనను ఖండించి దళితుల ఆత్మ గౌరవం కోసం నిలబడాలని డాక్టర్ రామకృష్ణ పిలుపు నిచ్చారు.దళితులను అవమానించే చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితు ల్లోనూ సహించదు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తా మని ఆయన అన్నారు . ఈ ఘటనకు బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృ తమైతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు తాళ్లపెల్లి విజయ్ రమేష్ మహేష్ రాజు మొగిలి తదితరులు పాల్గొన్నారు .

# మంథని మండలంలో పలు పాఠశాలలు, రహదారి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష..

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



మంథని మండలంలోని ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాల, భట్టుపల్లి ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల, మల్లారం ఎంపీపీఎస్ పాఠశాల, ఆరెంద జెడ్పీహెచ్ఎస్ పాఠశాల, స్వర్ణపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలను బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన స్థాయిపై సంబంధిత అధికారులను, ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంథని మండలం వెంకటాపూర్ నుంచి ఆరెంద వరకు ఉన్న సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించే పనులను వెంటనే క్షేత్రస్థాయిలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రహదారి విస్తరణ పనులు పూర్తయ్యే వరకు ప్రస్తుతం ఉన్న రహదారిపై ఏర్పడిన గుంతలను యుద్ధప్రాతిపదికన పూడ్చి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంథని మండలం

ఖాన్‌సాయిపేట ఎంపీపీఎస్ పాఠశాలలో కాంపౌండ్ వాల్, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెంకటాపూర్ ఎంపీపీఎస్ పాఠశాలలో మంజూరైన అదనపు తరగతి గది నిర్మాణాన్ని నెల రోజుల్లోగా పూర్తి చేయాలని సూచించారు. పాఠశాలల్లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి, విద్యార్థులు కొత్తగా కల్పించిన సౌకర్యాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునేలా చూడాలని తెలిపారు.

ప్రతి విద్యార్థికి కనీస విద్యా నైపుణ్యాలు కల్పించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి విద్యార్థికి కనీసం చదవడం, రాయడం, ప్రాథమిక గణిత నైపుణ్యాలు ఉండేలా బోధన అందించాలని ఆదేశించారు.

విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిపై ఉపాధ్యాయులు వ్యక్తిగతంగా శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ పర్యటనలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎం.పి.ఓ.షబ్బీర్ పాషా, ఏఈ పి.ఆర్. జగదీశ్,సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉధృతంగా కొనసాగుతున్న సర్ సర్వే..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ సర్వే కార్యక్రమం మంథని మండలంలో ఉధృతంగా కొనసాగుతోంది. ఈనెల 15న చివరి తేదీ కావడంతో ఓటర్ పేరులో కానీ ఇంటి పేరులో గాని తండ్రి పేరులో గాని ఇలాంటి తప్పిదం ఉన్నా సరి చేసుకునేందుకు నేరుగా ఓటరు ఇంటి వద్దకే వచ్చి వివరాలు సేకరిస్తున్నారు. ఈ సందర్భంగా మిట్ట సుజాత మాట్లాడుతూ ఎన్నికల కమిషనర్ జారీచేసిన నియమ నిబంధనలన్నీ సక్రమంగా పాటించేలా ఖచ్చితమైన వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంలో ఓటర్లు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# మంథనిలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే: గుర్రం శ్రీనివాస్ గౌడ్



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)-2026లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మంథని పట్టణంలో సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.హాఈ సందర్భంగా మంథని ఆర్డీవో సురేష్, తహసీల్దార్ ఆరిఫోద్దిన్, ఎంపీడీవో శ్రీజ, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మేనేజర్ శారదలను కలిసి సర్వేకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సర్వే లక్ష్యాలు, ప్రాముఖ్యతను వివరించారు.హాదేశంలో ఉపాధి, నిరుద్యోగం, కార్మిక శక్తి భాగస్వామ్యం, స్వయం ఉపాధి తదితర అంశాలకు సంబంధించిన విశ్వసనీయ గణాంకాలను రూపొందించేందుకు ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి దశలో కుటుంబాల సాధారణ వివరాలను నమోదు చేసిన అనంతరం, ఎంపికైన కుటుంబాలను మూడు నెలల పాటు ప్రతి నెల ఒకసారి సందర్శించి మొబైల్ ట్యాబ్ ద్వారా సమాచారాన్ని సేకరిస్తామని పేర్కొన్నారు.హాకుటుంబ సభ్యుల విద్యార్హతలు, విద్యాభ్యాసం, వృత్తి విద్య, ఉద్యోగం, స్వయం ఉపాధి, రోజువారీ కూలి పనులు, పని గంటలు, వేతన వివరాలు, మహిళల ఆదాయ వనరులతో పాటు జొమాటో, స్విగ్గీ, రాపిడో, ఓలా, ఉబెర్ వంటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా పనిచేస్తున్న గిగ్, ప్లాట్‌ఫారమ్ కార్మికుల వివరాలను కూడా నమోదు చేస్తామని తెలిపారు.హాసర్వే ద్వారా సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, గణాంకాల రూపకల్పనకు మాత్రమే వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఎలాంటి సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించి సర్వే విజయవంతానికి సహకరించాలని కోరారు.హాఈ కార్యక్రమంలో మంథని డివైఎస్ఓ వెంకటేశ్వర్లు, మంథని ఎంపీఎస్ఓ సంధ్యారాణి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సచ్చిపోవాలి అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కేసు నమోదు చేయాలి..

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత.. మాజీ కార్పొరేటర్.. దాస్యం విజయ్ భాస్కర్

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్



మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అనుచిత, అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ మాజీ చీఫ్ విప్ మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు సుబేదారి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.కేసీఆర్ సచ్చిపోవాలి అంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్య లు అత్యంత బాధ్యతా రాహిత్యంగా,రాజకీయ విలువ లకు విరుద్ధంగా ఉన్నాయని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయంగా భిన్నాభిప్రాయాలు ఉండవ చ్చని, అయితే ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రజలచే ఎన్నుకోబడిన నాయకుడిపై ఈ విధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీ యం కాదన్నారు.కేసీఆర్ ని అభిమానించే లక్షలాది మంది తెలంగాణ ప్రజల మనోభా వాలను ఎమ్మెల్యే వ్యాఖ్యలు తీవ్రంగా దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ఆ హద్దులను దాటి వ్యక్తిగతంగా దూషించ డం, ప్రాణహాని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య సంస్కృతికి మంచిది కాదన్నారు.

ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని, ఆయన చేసిన వ్యాఖ్యలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వర్తించే చట్టాల ప్రకారం కేసు నమోదు చేయాలని సుబేదారి పోలీసులను కోరారు. భవిష్య త్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ దాస్యం విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలను ఎవరూ తప్పుపట్టరని, కానీ వ్యక్తి గతంగా దూషిస్తూ, ఒక నాయకుడు చనిపోవాలని కోరుకునే స్థాయిలో వ్యాఖ్యలు చేయడం తీవ్ర అభ్యంతరక రమన్నారు.ఇలాంటి వ్యాఖ్య లను ప్రజాస్వామ్యవాదు లందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు.కేసీఆర్ పట్ల తెలంగాణ ప్రజలకు ఉన్న అభిమానాన్ని, గౌరవాన్ని ఎవరి అనుచిత వ్యాఖ్యలతోనూ తగ్గించలేరని ఆయన పేర్కొన్నారు. ప్రజా స్వామ్య విలువలను, రాజకీయ సంస్కృతిని కాపాడేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, ఇమ్మడి లోహిత రాజు, బిఆర్ఎస్ నాయకులు పోలేపల్లి రామ్మూర్తి, తక్కెళ్ళపల్లి వినీల్ రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ భారీ సమ్మేళనం..

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి



మందమర్రి జనసేన పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న మంచిర్యాలలో భారీ ఆత్మీయ సమావేశం జరుగుతుందని పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల ఆత్మీయ సమావేశం సెప్టెంబర్ 10న మంచిర్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్లో భారీగానిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చలో మంచిర్యాల పోస్టర్ ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆవుల సాగర్,ఆధ్వర్యంలో కార్యకర్తలు,అభిమానుల పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఆదిలాబాద్ పార్లమెంట్ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్, చెన్నూర్ నియోజకవర్గ నాయకులు జీవన్ వడ్లకొండ,రాష్ట్ర అధికార ప్రతినిధి మూల హరీష్ గౌడ్ హాజరయ్యారు చెన్నూర్ ముఖ్య నాయకులు పిట్టల సుధాకర్ రసమల్ల రాజేష్,వాసాల అజయ్,చరణ్ ,పవన్ పాల్గొన్నారు.సెప్టెంబర్ 10న మంచిర్యాలలో నిర్వహించనున్న ఈ ఆత్మీయ సమావేశానికి జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మృతుడి కుటుంబానికి బీజేపీ నేత పరామర్శ

## 25 కేజీల బియ్యం అందజేత



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట


వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన తాటికాయల రాములు కుటుంబాన్ని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు అడుప రాజు పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి తనవంతు సహాయంగా బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అడుప రాజు మాట్లాడుతూ. రాములు మృతి కుటుంబానికి తీరని లోటని, ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి కృష్ణమూర్తి, వేల్పుల కార్తీక్, మైదం కన్నయ్య, వేల్పుల అశోక్, చిన్నపెల్లి శ్రీకాంత్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే. రవీందర్ మృతి

పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు మందమర్రి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జే. రవీందర్ గత కొంతకాలంగా అనారోగ్యంతోబాధపడుతూ హైదరాబాద్‌లోని రెనో చెంచారీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారంనాడు మృతి చెందారు. ఆయన మృతితో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో మందమర్రి పట్టణంలో విషాదం నెలకొంది.



# సర్ పై అనుమానాల నివృత్తి

ప్రత్యక్ష సాక్షి హైదరాబాద్

బోడుప్పల్ పరిధిలోని న్యూ హేమ నగర్ కాలనీ వాసుల సర్ పై అనుమానాలను నివృత్తి చేయుటకుకాలనీలో ప్రత్యక్ష డ్రైవ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలోబిఎల్వోలు సరిత, రేణుకా, ముకేష్, రేవతి పాల్గొన్నారు. అసంపూర్తిగా ఉన్న దరఖాస్తుదారుల అనుమానాలను కాలనీ అధ్యక్షులు కట్కం రాజేష్ సమక్షంలో నివృతి చేశారు.

# బొందుకూరి శ్రీనివాసచారిని సన్మానించిన సహస్ర లింగాల దేవాలయం చైర్మన్



ప్రత్యక్ష సాక్షి జగిత్యాల టౌన్

సహస్ర లింగాల దేవాలయం చైర్మన్ నలమస్ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం కమిటీ సభ్యులు వెయ్యి లింగాలకు అన్న పూజా కార్యక్రమం నిర్వహించారు. 1000 లింగాలను దర్శించు కున్న అఖిల భారత విశ్వ కర్మ మహాసభ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు బొందుకూరి శ్రీనివాస్ చారి నీ సన్మానించారు. కమిటీ సభ్యుల సమక్షంలో భక్తులు అధిక సంఖ్యలో సేవా కార్య క్రమంలో పాల్గొన్నారు.

# ఇంట్లోనే సముద్ర స్నానం



ఏడాదికి ఒక్కసారైనా సముద్ర స్నానం చేయాలని పెద్దలు అంటుంటారు. శాస్త్రపరంగా ఎలా ఉన్నా.. సైన్స్ పరంగా మాత్రం సాగర స్నానంతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయితే, సముద్ర స్నానం వీలుకానివాళ్లు.. ఇంట్లో నీటిలోనే కొద్దిగా ఉప్పును కలుపుకోవాలని సలహా ఇస్తున్నారు. 'ఉప్పు నీటి' స్నానం.. ఆరోగ్యానికి అనేక విధాలుగా మంచిదని అంటున్నారు.

జోర్డాన్ సరిహద్దులో ఉండే డెడ్‌సీ (మృత సముద్రం) సందర్శనకు ఏటా లక్షలమంది పర్యాటకులు తరలివస్తుంటారు. లవణీయత (ఉప్పు శాతం) అత్యధికంగా ఉండే ఈ సముద్రపు నీటితో స్నానం చేస్తే.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని అనేక పరిశోధనల్లోనూ తేలింది. మరి.. ఇలాంటి ప్రయోజనాలే ఇంట్లోనే పొందాలంటే.. నీటిలో కొద్దిగా ఉప్పు కలుపుకొంటే చాలు. మెగ్నీషియం, క్యాల్షియం, పొటాషియం వంటి అనేక ఖనిజాలతో నిండి ఉండే ఉప్పు.. శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల చర్మంపై ఉండే మృతకణాలు పూర్తిగా తొలగిపోతాయి. వేసవిలో చెమట అధికంగా పడుతుంది. దీనివల్ల రింగ్‌వార్మ్, దురద లాంటి చర్మ వ్యాధులు ఇబ్బంది పెడతాయి. ఉప్పు నీటితో స్నానం.. చర్మ వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఉప్పులో ఉండే యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు.. ఇన్ఫెక్షన్ల నుంచి చర్మాన్ని కాపాడతాయి. చర్మాన్ని మరింత ప్రకాశవంతంగా మారుస్తాయి. కీళ్ల నొప్పులు, వెన్నునొప్పుల నుంచి ఉప్పునీటి స్నానం ఉపశమనం కలిగిస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా ఉప్పు కలిపి స్నానం చేస్తే.. వాపులు కూడా తగ్గుతాయి. ప్రతిరోజూ స్నానం చేసే నీటిలో చిటికెడు ఉప్పును కలిపేస్తే.. అలసట, ఒత్తిడి దూరం అవుతుంది. శరీరానికి కొత్త ఉత్సాహం వస్తుంది.

శరీరంలో మంట, దురద, వాపు వంటి సమస్యలను తగ్గించడంలోనూ ఉప్పునీటి స్నానం సాయపడుతుంది.

# స్లిమ్‌గా.. స్టైలిష్‌గా..



ఒకప్పుడు కేవలం కాల్స్ చేయడానికి, మెసేజ్‌లు పంపడం కోసమే ఫోన్ వాడేవాళ్లం. ఇప్పుడు.. అదే ఫోన్ కంటెంట్ సృష్టిస్తున్నది. మన పనులన్నీ చకచకా చేసేస్తున్నది. మన రోజువారీ జీవితాన్ని ప్రపంచంతో ముడివేస్తున్నది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సీ రాకతో ఈ బంధం మరింత బలపడింది. ఈ క్రమంలో సామ్‌సంగ్ తీసుకొస్తున్న గెలాక్సీ ఎస్25 ఎడ్జ్ 'ఫోన్ అంటే ఇది' అనిపించేలా చేస్తున్నది. సరికొత్త ఏఐ ఇముడ్చుకున్న ఈ స్మార్ట్‌ఫోన్.. వ్యక్తిగత సహాయకుడిగా మారిపోతున్నది. ఇక డిజైనింగ్ విషయానికి వస్తే స్లిమ్‌లుక్‌తో ట్కస్టైలిష్‌గా కనువిందు చేస్తున్నది. ఈ ఫోన్ మందం కేవలం 5.85 మిల్లీమీటర్లు మాత్రమే. ఇందులో చెప్పుకోదగిన మరో అప్‌డేట్.. 200 మెగాపిక్సెల్ కెమెరా! గెలాక్సీ ఏఐ సాయంతో ఈ కెమెరా ప్రతి దృశ్యాన్ని అద్భుతంగా మార్చేయగలదు. మీరు తీసిన ఫొటోలను చక్కని స్టోరీలా మార్చేస్తుంది కూడా! ఏదైనా పెళ్లికి వెళ్లినప్పుడు ఓ పది ఫొటోలు తీశారే అనుకోండి.. వాటన్నిటినీ కలిపి చక్కని స్టోరీ రీల్ చేసేస్తుంది. ఈ కెమెరాతో 8%ఖ% వీడియోలు తీయొచ్చు. ఇక ఇతర స్పెసిఫికేషన్స్ విషయానికొస్తే.. స్లిమ్ ఫోన్ బరువు 163 గ్రాములు. ఫ్లాట్-ఫ్రేమ్ డిజైన్‌తో ముస్తాబయ్యింది. స్క్రీన్ పొడవు 6.7 అంగుళాలు. అమెలెడ్ డిస్‌ప్లే, గొరిల్లా గ్లాస్ సెరామిక్ 2 ప్రొటెక్షన్‌తో దృఢంగా తయారైంది. స్నాప్‌డ్రాగన్ 8 ఎలీట్ ప్రాసెసర్, 12 జీబీ రామ్, 512 జీబీ స్టోరేజీతో ఇతర స్పెసిఫికేషన్లు! 3,900 ఎంఏహెచ్ బ్యాటరీ ఉంది. ఫొటోగ్రఫీ లవర్స్, టెకీలకు ఇది చక్కని ఎంపిక. దీని అంచనా ధర: రూ.79,999.



# పీసీవోఎస్ ఉన్న మహిళలు తప్పనిసరిగా పాటించాల్సిన డైట్..

పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీవోఎస్).. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది మహిళలు ప్రస్తుతం ఈ వ్యాధితో బాధపడుతున్నారు. పీసీవోఎస్ వచ్చిన మహిళల్లో రుతుక్రమం సరిగ్గా ఉండదు. శరీరంలో ఆండ్రోజన్ స్థాయిలు పెరిగిపోతాయి. సంతాన లోపం సమస్య ఏర్పడుతుంది. అధికంగా బరువు పెరుగుతారు. మొటిమలు ఏర్పడుతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడి టైప్ 2 డయాబెటిస్ వస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 10 మంది మహిళల్లో ఒకరు పీసీవోఎస్ సమస్యతో బాధపడుతున్నారు. అయితే ఈ సమస్య వచ్చిన వారు కచ్చితంగా డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని మందులను వాడాల్సి ఉంటుంది. అలాగే పీసీవోఎస్‌ను తగ్గించుకునేందుకు జీవన విధానం కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది. ప్రధానంగా తీసుకునే ఆహారంలో అనేక మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది.


ఒత్తిడిని తగ్గించుకోవాలి..: పీసీవోఎస్ ఉన్న మహిళలు శారీరక శ్రమ జరిగేలా చూసుకోవాలి. అలా లేకపోతే రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తేలికపాటి వాకింగ్ అయినా చేయాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. అందుకు గాను యోగా, ధ్యానం ఎంతగానో సహాయం చేస్తాయి. పచ్చని ప్రకృతిలో రోజూ కాసేపు గడపడం, పుస్తకాలు చదవడం, మనస్సుకు నచ్చిన సంగీతాన్ని వినడం వల్ల కూడా ఒత్తిడి స్థాయిలు తగ్గుతాయి.

అలాగే రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించాలి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో నిద్ర ముఖ్య పాత్ర పోషిస్తుంది. కనుక రోజుకు తప్పనిసరిగా 7 నుంచి 8 గంటల నిద్ర అవసరం. అలాగే డాక్టర్ సూచన మేరకు ఐనోసిటోల్, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్ డి సప్లిమెంట్లను వాడాలి. ఇవి ఇన్సులిన్ నిరోధకతను తగ్గిస్తాయి. టైప్ 2 డయాబెటిస్ రాకుండా చూస్తాయి. అలాగే హార్మోన్లు సమతుల్యంలో ఉండేలా చేస్తాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ చెబుతున్న ప్రకారం పీసీవోఎస్ వచ్చిన మహిళలు అందరికీ కూడా ఒకేలాంటి మెడిసిన్లను వాడాల్సిన అవసరం ఉండదు. మహిళను బట్టి, ఆమె ఆరోగ్య పరిస్థితులను బట్టి భిన్న రకాల మందులను వాడాల్సి ఉంటుంది.

ఈ ఆహారాలను తినాలి..: సరైన ఆహారం తీసుకుంటూ డైట్ పాటిస్తే షుగర్ లెవల్స్‌ను పెరగకుండా చూసుకోవచ్చు. శరీరంలో వాపులు కూడా తగ్గుతాయి. హార్మోన్లు సమతుల్యంలో ఉంటాయి. పీసీవోఎస్ ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత సహజంగానే చాలా మందిలో అధికంగా ఉంటుంది. అందువల్ల ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. అందుకు గాను షుగర్ తక్కువగా ఉండే ఆహారాలను, ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలను తినాలి. తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ ఉండే ఆహారాలను తినాలి. ఓట్స్, కినోవా, బ్రౌన్ రైస్‌ను తినాలి. రీఫైన్ చేయబడిన ఆహారాలను తినడం మానేయాలి. దీంతో ఇన్సులిన్ నిరోధకతను తగ్గించుకో వచ్చు. అధిక బరువు తగ్గుతారు. డయాబెటిస్ రాకుండా ఉంటుంది. పీసీవోఎస్ సమస్య నుంచి బయట పడవచ్చు.

ప్రోటీన్లు ముఖ్యం..: ప్రోటీన్లు ఎక్కువగా ఉండే కోడిగుడ్లు, తోఫు, పప్పు దినుసులను, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉండే అవకాడో, నట్స్, సీడ్స్, ఆలివ్ ఆయిల్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే పీసీవోఎస్ ఉన్న మహిళలకు మేలు జరుగుతుంది. చక్కెర అధికంగా ఉండే ఆహారాలను తినడం మానేయాలి. ఖర్జూరాలను తినవచ్చు. పాలకూర, పియర్స్ పండ్లు, నారింజ వంటి వాటిని తింటుండాలి. పాలు, పాల ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. ఇలా ఆహారంలో పలు మార్పులు చేసుకుంటూ రోజూ వ్యాయామం చేస్తూ అన్ని జాగ్రత్తలను పాటించడంతోపాటు డాక్టర్లు ఇచ్చిన మందులను క్రమం తప్పకుండా వాడుతుంటే పీసీవోఎస్ సమస్య నుంచి మహిళలు సులభంగా బయట పడతారు. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

# అన్ని రోగాలకూ ఒకటే ఫార్ములా!



ఉద్యోగ లక్ష్యాలు, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ సమస్యలు.. సగటు జీవిపై మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. దీర్ఘకాలంలో నిద్రలేమి, గుండె సంబంధ రోగాలతోపాటు ఇతర అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ఇప్పటికే కొవిడ్ మహమ్మారి వల్ల ఊపిరితిత్తులు ఉక్కిరిబిక్కిరయ్యాయి. ఫలితంగా, చాలామందిని శ్వాస, ఉదర సంబంధ సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. ఈ సమస్యలన్నిటికీ '4 %- 7 -% 8 బ్రీతింగ్ టెక్నిక్'తో చెక్ పెట్టేయొచ్చని నిపుణులు చెబుతున్నారు.

ఇలా చేస్తే చాలు..: ఈ బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ చేయడం చాలా సులభం. ముందుగా నాలుగు సెకన్ల పాటు ముక్కు ద్వారా శ్వాసను లోపలికి పీల్చుకోవాలి. ఆ తరువాత ఏడు సెకన్ల పాటు శ్వాసను నిలిపివేయాలి. ఆ తరువాత 8 సెకన్ల పాటు శ్వాసను మెల్లగా బయటికి వదలాలి. ఇలా.. రెండు నుంచి నాలుగు సార్లు రిపీట్ చేస్తే సరిపోతుంది.

ఎన్నో లాభాలు..: 4-7-8 బ్రీతింగ్ ఎక్సర్‌సైజ్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ టెక్నిక్‌ను ఫాలో అవ్వడం ద్వారా శ్వాసపై ధ్యాస పెరుగుతుంది. దాంతో, ఆలోచనలు అదుపులో ఉండి.. మానసిక ఒత్తిడి దూరం అవుతుంది. ప్రతిరోజూ ఐదు నిమిషాలపాటు ఈ ఫార్ములాను ఫాలో అయితే.. మనసు ప్రశాంతంగా మారుతుంది. ఈ విషయం.. బ్రెయిన్ సైన్సెస్ జర్నల్‌లో ప్రచురితమైంది. శరీరంలో కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో '4-7-8 ఫార్ములా' సాయపడుతుంది. ఫలితంగా, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. నిద్రలేమి దూరం అవుతుంది. ఈ ఫార్ములాతో శరీరం పూర్తిగా రిలాక్సయి.. నిద్ర నాణ్యత పెరుగుతుంది. బ్రీతింగ్ ఎక్సర్‌సైజులు గుండె ఆరోగ్యానికి భరోసా ఇస్తాయని అనేక ఫిజియోలాజికల్ రిపోర్ట్స్ చెబుతున్నాయి. అందులోనూ '4-7-8 ఫార్ములా' హృదయ స్పందనలను కంట్రోల్‌లో ఉంచుతుంది. రక్తపోటును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఫలితంగా, హృద్రోగ సమస్యలను దూరం చేస్తుంది. '4-7-8 ఫార్ములా'ను రెగ్యులర్‌గా ఫాలో అయ్యేవారిలో ఆక్సిజన్ స్థాయులు పెరుగుతాయి. దీంతో ఊపిరితిత్తులపై భారం తగ్గి.. శ్వాసకోశ సమస్యలూ తగ్గుముఖం పడుతాయి. ఎప్పుడూ ఆందోళనగా ఉంటున్నారా? అయితే, '4-7-8 ఫార్ములా'ను ప్రయత్నించాలని మానసిక నిపుణులు సూచిస్తున్నారు. ఈ ఎక్సర్‌సైజ్ శ్వాసను నియంత్రించడంతోపాటు ఆందోళన లక్షణాలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

## ఈ ప్రయోజనాల గురించి తెలిస్తే..

# రెడ్ రైస్‌ను తినడం వెంటనే మొదలు పెడతారు..!

దక్షిణ భారతదేశంతోపాటు ఆసియాలోని అనేక దేశాలకు అన్నమే ప్రధాన ఆహారంగా మారిందన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే బియ్యంతో అనేక రకాల వంటకాలను కూడా చేసి తింటుంటారు. అయితే ప్రస్తుతం మారిన ఆహారపు అలవాట్లు, ఆరోగ్య ప్రమాణాల దృష్ట్యా తెల్ల బియ్యం తినకూడదని, బ్రౌన్ రైస్‌ను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది బ్రౌన్ రైస్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. బ్రౌన్ రైస్‌ను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే బ్రౌన్ రైస్ మాత్రమే కాకుండా మరో రైస్ వెరైటీ కూడా ప్రస్తుతం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అదే రెడ్ రైస్. ఇది మదురు ఎరుపు రంగులో ఉంటుంది. చూసేందుకు అంతగా ఆకర్షణీయంగా ఉండదు. కానీ ఈ రైస్‌ను తింటే బోలెడు ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందువల్లే రెడ్ రైస్‌కు ఆ రంగు వచ్చింది. ఆంథో సయనిన్స్ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి బెర్రీ పండ్లతోపాటు ఎరుపు రంగు ఆహారాల్లో అధికంగా ఉంటాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే బ్రౌన్ రైస్‌తో పోలిస్తే రెడ్ రైస్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. ఈ ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారంపై నియంత్రణ ఏర్పడుతుంది. ఆహారం అధికంగా తినకుండా ఉంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.

షుగర్, కొలెస్ట్రాల్‌కు చెక్..: ఇతర రైస్ వెరైటీలతో పోలిస్తే రెడ్ రైస్ గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువ. ఈ అందువల్ల ఈ రైస్‌ను తింటే షుగర్ లెవల్స్ పెరగవు. కనుక డయాబెటిస్ ఉన్నవారు



ఈ రైస్‌ను నిరభ్యంతరంగా తినవచ్చు. పైగా ఈ రైస్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి రెడ్ రైస్ ఎంతో మేలు చేస్తుంది. రెడ్‌రైస్‌లో అధికంగా ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే కొవ్వు కరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు.

వాపులు, నొప్పులు తగ్గేందుకు..: రెడ్ రైస్‌లో అనేక మినరల్స్ సమృద్ధిగా ఉంటాయి. ఈ రైస్‌లో ఉండే ఐరన్ రక్తం తయారయ్యేలా చేస్తుంది. రక్తహీనతను తగ్గిస్తుంది. ఈ రైస్‌లో మాంగనీస్, మెగ్నీషియం అధికంగా ఉంటాయి. ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించి మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. రెడ్ రైస్‌లో ఉండే ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మారుస్తుంది. జింక్ కూడా ఈ రైస్‌లో అధికంగానే ఉంటుంది. ఇది ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. రెడ్ రైస్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ రైస్‌ను తింటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా రెడ్ రైస్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ప్రణామ్ డే కేర్ సెంటర్ నందు బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం..



టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో ప్రణవ్ డే కేర్ సెంటర్ లో బుధవారం కోఆర్డినేటర్ దయ అరుణ జెండర్ స్పెషలిస్ట్ బి .సంస్కృతి ,ఎం టి స్ ఎ.స్వర్ణలత పాల్గొన్నారు. వయోవృద్ధులను ఉద్దేశించి వారి సంక్షేమ కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు. అమలుపరుస్తున్నటు వంటి పథకాల గురించి టోల్ ఫ్రీ నెంబర్స్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించడం జరిగింది. అలాగే వయోవృద్ధులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, మరియు జిల్లా సంక్షేమ శాఖ యొక్క కార్యక్రమాలు సేవల గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోజు ఈ కేంద్రానికి వస్తున్నటువంటి మహిళలు పురుషులు. వయోవృధులు రిటైర్డ్ ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు రిటైర్డ్ హెల్త్ డిపార్ట్మెంట్ కాజా మొయినుద్దీన్ సంఘ సేవకుడు మెడగొని.రాజమౌళి గౌడ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ దత్త గౌడ్, పాల్గొని వారు సూచనలు సలహాలు వారికి తెలియపరిచారు

# వేయిస్తంభాల ఆలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల కరపత్రాన్ని ఆవిష్కరించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య..



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

చారిత్రక వేయి స్తంభాల దేవాల యంలో శ్రీ ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని వరంగల్ పార్లమెంట్ సభ్యు రాలు డాక్టర్ కడియం కావ్య ఆవిష్కరించారు. సెప్టెంబర్ 14 నుంచి 23వ తేదీ వరకు నిర్వ హించనున్న నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో విజయవంతం చేయాలని ఎంపీ ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆలయంలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చార ణల మధ్య ఎంపీకి వేద ఆశీర్వచనం అందించారు.

ఆధ్యాత్మిక, చారిత్రక వైభవానికి ప్రతీకగా నిలిచిన వేయిస్తంభాల ఆలయంలో నిర్వహించే గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య ఆకాంక్షించారు. ఉత్స వాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిం చాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఆలయ ఈవో డి. అనిల్ కుమార్, ఆలయ ప్రధానార్చకులు గంగు ఉపేంద్ర శర్మ, మణికంఠ అవధాని, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస మాస శివరాత్రి ప్రత్యేక పూజల్లో అడువాల జ్యోతి లక్ష్మణ్..



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా పొలాస గ్రామంలో శ్రావణమాస మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆలయానికి చేరుకుని శివాలయాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, శ్రావణమాసంలో శివారాధనకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. మాస శివరాత్రి సందర్భంగా మహాశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పరమేశ్వరుడిని ప్రార్థించినట్లు అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు. ఆలయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను మరింత బలోపేతం చేస్తాయని అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కొత్త మోహన్, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో భాగంగా మొక్కల పంపిణీ..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్


పర్యావరణ పరిరక్షణ మరియు పట్టణాన్ని హరితమయంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలోఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్హూహూమైలారపు లింబాద్రిహూహూప్రారంభించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్హూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు పచ్చదనం పెరగడం ద్వారా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యకరమైన వాతావరణం లభిస్తుందనిహూహూప్రజల భాగస్వామ్యంతోనే హరిత మెట్‌పల్లి సాధ్యమవుతుందని పేర్కొన్నారుహూహూప్రతి ఇంటికి 6 మొక్కలచొప్పున వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్హూహూహూద్వారా వార్డులో పంపిణీ చేయడం జరుగుతుంది కావాల్సినవారు రేగుంట నర్సరీ కు వెళ్లి కూడా తీసుకోవచ్చు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్హూహూఓంకార్ నవీన్హూహూమున్సిపల్ కమిషనర్హూహూశ్రీనివాస్ గౌడ్హూహూమున్సిపల్ కౌన్సిలర్ పందిరి రమేష్హూహూసానిటరీ ఇన్స్పెక్టర్ సురేష్ నాయక్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మహిళలుహూహూపట్టణ పౌరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

## మాజీ మంత్రి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. జీవన్ రెడ్డి

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలో జీవన్ రెడ్డి నివాసంలో గ్రీన్ ఛాలెంజ్ కమిటీ సభ్యులు బుధవారం జీవన్ రెడ్డి కి విత్తన గణపతి అందజేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సంతోష్ కుమార్ పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ మొదటి నుండి కూడా పర్యావరణంలో ప్రత్యేకంగా వారి పార్లమెంట్ కమిటీ మిత్రులతో పాటుగా సోషల్ సెక్టార్ లో కూడా నిధులు సమకూర్చి పర్యావరణ పరిరక్షణలో అడవుల పెంపకం కొరకు ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.. గతంలో కొండగట్టులో ఎక్స్టెండ్ గుర్తించి అడవి పెంపకానికి కూడా చర్యలు చేపట్టారు.. ఏ సందర్భం వచ్చిన పర్యావరణ పరిరక్షణ కొరకు వృక్షాలను పెంచడం ఇప్పుడు కూడా గణేష్ చతుర్దశి వినాయక చవితి సందర్భంగా విత్తన గణపతి గణపతిని ప్రతి ఇంట్లో నెలకొల్పుకుంటాం ఆది దేవుడు గణపతిని పూజించడం మనకు ఎట్లా ఆచారమో ఆ ఇంట్లో వృక్షం మొలక మొలకెత్తే విధంగా వారు ఈ



కార్యక్రమాన్ని చేపట్టి వారు ప్రత్యేకించి నాకు మా కుటుంబానికి క్షేమం జరగాలని భావనతోనే విత్తన గణపతిని నాకు అందింప చేసిన సందర్భంగా వారికి వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తు న్నాను. మరింత ప్రోత్సాహకరంగా ముందుకు తీసుకెళ్లి ప్రకృతి పరిరక్షణలో నా వంతు బాధ్యతగా పాత్ర పోషిస్తాను సంతోష్ కుమార్ గారు చేపట్టిన కార్యక్రమానికి తోడు నిలవడం జరుగుతుందని అన్నారు.

# ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ప్రజాకవి పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి తెలంగాణ భాషా దినోత్సవం వేడుకలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రిహూహూకాళోజీ నారాయణరావు గారి చిత్రపటానికి పూలమాలలు వేసి వినమ్రంగా నివాళులర్పించారు.. అనంతరం ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ భాషా దినోత్సవంగా నిర్వహిస్తోందని తెలిపారు ఆయన నిస్వార్థ త్యాగం ప్రజాసేవ మన పాలనకు శాశ్వత మార్గదర్శకమని చైర్మన్ స్పష్టం చేశారు ఆయన చూపిన బాటలో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాళోజీకి ఘన నివాళులర్పించారు.

# కాళోజి కవి మాత్రమే కాదు.. ప్రజల పక్షాన నిలిచిన గొప్ప ఉద్యమకారుడు : మాజీ ప్రభుత్వ చీఫ్ విప్.. దాస్యం

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమ కొండ జిల్లా కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్ ఆధ్వర్యంలో ప్రజా కవి, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ చీఫ్ విప్, మాజీ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ హాజరై కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఉన్న కాళోజీ నారాయణరావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా కాళోజీ సేవలను, తెలంగాణ సమాజం కోసం ఆయన చేసిన పోరాటా న్ని, ప్రజల్లో చైతన్యం తీసుకు రావడంలో ఆయన పోషించిన కీలక పాత్రనుస్మరించుకున్నారు ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ, కాళోజీ నారాయణరావు కేవలం ఒక కవి మాత్రమే కాదని, ప్రజల పక్షాన నిలిచిన గొప్ప ఉద్యమకారుడని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అసమానతలను, ప్రజల సమస్యలను తన రచనల ద్వారా నిర్భయంగా ప్రశ్నించిన మహోన్నత వ్యక్తి కాళోజీ అని కొనియాడారు.



తెలంగాణ ప్రజల జీవన విధానం, భాష, యాస, సంస్కృతి, ప్రజల కష్టాలు, ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ ప్రజా కవిగా కాళోజీ ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడమే కాకుండా, ప్రజల్లో చైతన్యం కలిగించేలా తన కలాన్ని ఒక ఆయుధంగా మలిచారని అన్నారు.నా గొడవ" వంటి రచనల ద్వారా సమాజంలోని సమస్యలను ప్రశ్నిస్తూ, ప్రజల హక్కుల కోసం తన జీవితాం తం పోరాడిన కాళోజీ స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కాళోజీ చేసిన కృషి చిరస్మర ణీయమని అన్నారు.కాళోజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ముఖ్యంగా యువత ఆయన రచనలను చదివి ప్రజా సమస్యల పట్ల అవగాహన పెంచుకోవాలని దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు నిచ్చారు. ప్రజల కోసం నిలబడటం, అన్యాయాన్ని ప్రశ్నించడం, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడం కాళోజీకి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. తెలంగాణ నేలపై జన్మించి, తెలంగాణ ప్రజల గొంతుకగా నిలిచిన కాళోజీ నారాయణ రావు సాహిత్య, సామాజిక, ఉద్యమ సేవలు తరతరాలకు స్ఫూర్తిని స్తాయని దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు.

# మంథని ఉస్పాన్‌పూర్‌లో మాజీ వార్డ్ నెంబర్ మృతి..

టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణంలోని ఉస్మాన్ పూర లో మాజీ వార్డు మెంబర్ మహమ్మద్ వాలీ,బుధవారంతెల్లవారుజామున మరణించగ వారి నివాసానికి చేరుకొని పార్థీవ దేహాన్ని కి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారితో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకర్ గౌడ్, మాజీ కో ఆప్షన్ నెంబర్ ఎస్.కె యాకూబ్, బిఆర్ఎస్ పార్టీమైనార్టీ నాయకులు. ఆసిఫ్ ఇర్ఫాన్ ఖలీల్, బిఆర్ఎస్ కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# ఎంఎల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి..



టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

మంథని డివిజన్ కేంద్రంలోనీ ప్రెస్ క్లబ్లో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గశీ రాజేశం ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.తెలంగాణ శాసనసభ స్పీకర్, దళిత నేత గడ్డం ప్రసాద్ పై ఎంఎల్సీ తాతా మధు అసభ్య పదజాలంతో దూషించడం తీవ్రంగా ఖండించదగిన విషయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్,మాజీ సర్పంచ్ చంద్రు రాజమల్లు,నాయకులు అక్కపాక సంపత్ లు అన్నారు.లి పెద్దపెల్లి జిల్లా మంథని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు శాసనమండలి సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలనివారు వారు డిమాండ్ చేశారు. ఈ ఘటన పై నైతిక బాధ్యత వహిస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి దళితుల పట్ల చులకన భావన ఉందని స్పీకర్ ను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని వారు హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ దళితులకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న బిఆర్ఎస్ పార్టీ కి రాబోయే రోజుల్లో దళితులు తగిన గుణపాఠం చెప్తారని. బిఆర్ఎస్ పార్టీ వాళ్లు తమ ఉనికిని చాటుకోవాలని నానా ప్రయత్నాలు చేస్తున్నారని నాయకులు ఎద్దవా చేశారు. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుంది అని అన్నారు.

ప్రజలందరు గమనిస్తున్నారని అని ఏ ప్రభుత్వం అయినా మేనిఫెస్టోను రిలీజ్ చేస్తారని దానికి అనుగుణంగా ఆర్థిక నిధులను సమకూరుస్తూ ఒక్కొక్కటిగా అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్నారని మా నాయకులు మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు మేనిఫెస్టో చైర్మన్గా ఉండి ప్రజలకు అవసరమైన పథకాలను రూపొందించి ఆర్థిక నిధులను అనుగుణంగా అమలుపరుస్తూ ముందుకు వెళ్తున్నారని వారి నాయకత్వంలో రాష్ట్రం అధిక పెట్టుబడులను తీసుకువస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని సదుపాయాల కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నారని ఆరు గ్యారంటీలను పక్క అమలు చేస్తామని దాదాపు 80% గ్యారెంటీలను పూర్తి చేశామని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటరి రాజు,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేల్పుల రాజయ్య,సీనియర్ నాయకులు పేరావేని లింగయ్య,జంబోజు సమ్మయ్య,తోకల మల్లేష్, ఎరుకల రమేష్,పెట్టం రామస్వామి దోరగోర్ల శ్రీనివాసు,ఇందారపు అనిల్ అక్కపాక సది,ఆకుల శ్రీనివాస్, పెంచిక దేవేందర్,మంథని శ్రీనివాస్,నాంపల్లి సతీష్, జంజర్ల సైలేందర్,రాదారపు సతీష్,కాశిపేట రాములు, పెట్టం రామస్వామి,తదితరులు పాల్గొన్నారు..



# మంథనిలో పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేకు ప్రజలు సహకరించాలి...

టి. సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపెల్లి జిల్లా మంథనిలో బుధవారం మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీజ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి,తాసిల్దార్ అరిఫొద్దీన్, పలు శాఖల అధికారులకు గణంకా శాఖల అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరపత్రాలను స్వయంగా వారి వారి ఆఫీసులకు వెళ్లి అందజేశారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com